# లాభాల బాటలో వ్యవసాయం

- రాష్ట్ర వ్యవసాయ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగాన్ని లాభాల దిశగా నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నారని క్షేత్రస్థాయిలో రైతులకు సహకరించడానికి ఉద్యోగస్తులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం రైతు భరోసా కేంద్రాలను అభివృద్ధి చేసి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు పంపిణీ చేసి విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు అన్ని విధాలుగా సహకరించేందుకు పనిచేస్తున్నాయన్నారు. సాగు చేసిన ప్రతి ఎకరాకు గిట్టుబడి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని రైతు నష్టపోకుండా కనీస మద్దతు ధర ఇచ్చేలా చూస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవసాయం పట్ల అత్యధిక శ్రద్ధ చూపి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రైతుల కోసం చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ సలహా మండలి ఏర్పాటుచేసి క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని మరింత క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ఈ ప్రయత్నం జరుగుతోందని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోపాడి పరిశ్రమ మీద కూడా ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారని, దేశీయ ఆవులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలువురు రైతులు ఉపాధి హామీ పనులను వ్యవసాయ

రంగానికి అనుసంధానం చేయాలని కోరడం జరుగుతుందని వివరించారు. జిల్లా వ్యవసాయ స్థితిగతులను గురించి జిల్లా వ్యవసాయ అధికారి రత్న ప్రసాద్ వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శాస్త్రవేత్త చంద్రశేఖర రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటరావు, పట్టు పరిశ్రమ శాఖ శోభారాణి, ఉద్యాన వనశాఖ మధుసూదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రామచంద్రారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వై నుండి రీసర్వే డీటీగా ఏ స్వరూపరాణి పదోన్నత




విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల ఇన్చార్జి తాసిల్దార్ రవికుమార్ ఆయన మాట్లాడుతూ ఎమ్మార్వైగా విధులు నిర్వహిస్తున్న ఏ.స్వరూప రాణి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నత కల్పించడం భాగంలో రీ సర్వే పుత్తూరు డిటిగా ఎ.స్వరూప రాణి పదోన్నత రావడంతో రెవెన్యూ శాఖ బృందానికి అందరికీ ఆనందకరంగా ఉందని తెలియజేశారు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజాను ఆమెను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఆమె వెంటనే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు పుత్తూరు మండల అధికారులు ఆమెను అందరూ అభినందనలతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ బృందం తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ బి అధికారులపై తాసిల్దార్ ఆగ్రహం

విశాలాంధ్ర- వెంకటగిరి: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్న బిబాలాయపల్లి తహసీల్దార్ అజ్మతుల్లా ఖాన్ బాలాయపల్లి మండలం కేంద్రానికి కూత వేటు దూరములో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు ఉన్న రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్ ను వాహనదారులు గుర్తించే విధంగా రంగులను వేయించారు. పూర్తి వివరాల్లో కెళితే గత నెలలో జరిగిన బాలాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా తాసిల్దార్ అజ్మతుల్లా ఖాన్ ఎంపీడీవో వినీల్ కుమార్, ఎస్ ఐ సుధాకర్ రెడ్డి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, దృష్టికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి తమ పాఠశాల ముందు ఉన్న స్పీడ్ బ్రేకర్ ను వాహన దారులు గుర్తించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల జరక్కుండా నివారణ చర్యలు తీసుకోవాలని తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పీడ్ బ్రేకర్ వల్ల ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించిన మండలాధికారులు ఈ సమస్యను ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వాళ్ల దృష్టికి తీసుకు వెళ్లిన వాళ్ళు పట్టించుకోవడంతో ప్రధానోపాధ్యాయులు ర వీంద్ర రెడ్డి కోరిక మేరకు శు క్రవారం నాడు ఉదయం తాసిల్దార్ అజ్మతుల్లా ఖాన్, ఎంపీడీవో వినీల్ కుమార్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి ,సర్పంచ్ దట్టం అంజలి, పంచాయతీ కార్యదర్శి లీలావతి, కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సహకారంతో బాలాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు రోడ్డు మార్గంలో వాహనదారులకు స్పీడ్ బ్రేకర్ ముందున్నది అని గమనించే విధంగా రంగులను వేయించారు. అధికారులందరినీ సమన్వపరుచుకుని సమస్యను పరిష్కరించాలి.

## వీధి వ్యాపారులపై రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా విధించడం చాలా బాధాకరం

- జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్

విశాలాంధ్ర - తిరుపతి : ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించే వీధి వ్యాపారులపై రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా అని ప్రభుత్వం ప్రకటన చేయడం చాలా దారుణమని ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధం ఉన్నప్పటికీ వాటిని బజారులోకి తీసుకు వస్తున్న బడా నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోకుండా చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం గడుపు తున్నటువంటి వారిపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నావ న్నారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు నూతన జరిమానాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు జరిమానాలని తెలిపిన ప్రభుత్వం అదే సుప్రీం కోర్ట్ వీధి వ్యాపారులకు కొన్ని మార్గదర్శకాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.ఒక్కసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ నిషేధంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, ఈ తరహా ప్లాస్టిక్ వినియోగంపై భారీ ఎత్తున జరిమానాలు విధించే దిశగా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.కాలుష్యాన్ని సృష్టించే వారే వ్యయాన్ని కూడా భరించాలన్న సూత్రం ఆధారంగా సరికొత్త జరిమానాలను విధించాలని, ఈ మేరకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను సవరిస్తూ గురువారం కొత్త మార్గదర్శకాలను జారీ చేసిందని ఆయన తెలిపారు.ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జరిమానాలు విధించాలని ప్రభుత్వం నిర్ణయించిందని,నూతన మార్గదర్శకాలకు సంబంధించి అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఈ నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించే వీధి వ్యాపారులపై రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా విధించనున్నారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తి, దిగుమతిపై తొలిసారి పట్టుబడితే రూ.50 వేల జరిమానా విధిస్తారు. అదే విధంగా రెండోసారి పట్టుబడిన వారికి ఏకంగా రూ.1 లక్ష వరకు జరిమానా విధిస్తారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నిలువ చేసినా, పంపిణీ చేసినా డిస్ట్రిబ్యూటర్ స్థాయిలో రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా విధిస్తారని అంతేకాకుండా సీజ్ చేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులపై కేజీకి రూ.10 చొప్పున అదనపు జరిమానా విధిస్తారన్నరు. ఆయా సంస్థలు, మాల్స్... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తే.. రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు జరిమానాలుంటాయని ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు అవగాహన కల్పించేలా ఉండాలి గానీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్న కారణంతో ప్రజల నుండి దోచుకోవాలన్న నిర్ణయాన్ని మానుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి: పోలీస్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రముఖ సేవాసంస్థ రామ్‌కీ ఫౌండేషన్ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ప్రభుత్వం సుమారు 6511 ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్రంలోని యువతీయువకులకు శిక్షణ అందించనున్నట్లు రామ్‌కీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంవీ రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ వారి సాంకేతిక సహకారంతో కానిస్టేబుల్స్, సబ్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మాచర్ల, బాపట్ల, కర్నూలు, మచిలీపట్నం, చల్లపల్లి, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాల్లో ఈనెల 10న ఉదయం 9.30 గంటలకు ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి 6వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తుకు అవకాశం

విశాలాంధ్ర - తిరుపతి: అర్హత పరీక్షకు సంబంధించి నేటి నుంచి 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంవి రామిరెడ్డి సూచించారు. అందులో ఉత్తీర్ణత సాధించిన 300 మంది యువతీయువకులకు గుంటూరు జిల్లా పెదపరిమిలోని రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణకేంద్రంలో శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 500 మంది యువతకు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు రామిరెడ్డి పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ప్రతి ఆదివారం మాక్ పరీక్షలు నిర్వహిస్తారు. 10వ తేదీన అర్హత పరీక్ష అనంతరం రెండు రోజుల్లో ఫలితాలు విడుదల చేస్తారు. అర్హత సాధించిన యువతకు ప్రిలిమినరీ పరీక్షతో పాటు ఫిజికల్ టెస్ట్, మెయిన్ పరీక్ష వరకు ఉచితంగా శిక్షణ ఉంటుంది. అర్హత పరీక్షకు పేర్లు నమోదు చేసుకోవటానికి పూర్తి సమాచారం కోసం రామ్‌కీ ఫౌండేషన్ వెబ్‌సైట్ ను వీక్షించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబరు 9390502357 లో సంప్రదించవచ్చు.

## సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేద్దాం

- తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి

విశాలాంధ్ర - గూడూరు : నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పనిచేసి తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించి, పార్టీని మరింత బలోపేతం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. అధ్యక్షులుగా ఎంపికైన తర్వాత తొలిసారిగా ఆయన గూడూ రుకు విచ్చేశారు. తొలుత బనిగిసాహెబ్ పేటలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన వైసీపీ నారకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనేటిమిట్టలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలేనన్నారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా మా దృష్టికి తీసుకురావాలని వారికి అండగా ఉంటానని వెల్లడించారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు రామ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమించారని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పార్టీకి కార్యకర్తలు వెన్నుముక లాంటి వారిని వెల్లడించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా రామ్ కుమార్ రెడ్డి నియామకంతో గూడూరు నియోజకవర్గంలో కార్యకర్తలకు నూతన ఉత్సాహం వచ్చిందని నిబద్ధత కలిగిన నాయకులకి ముఖ్యమంత్రి తగిన పదవి ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళి, నాటకరంగ కార్పొరేషన్ చైర్మన్ పొట్టేళ్ల శిరీష, వైసీపీ నాయకులు కనుమూరు హరిచంద్ర రెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ఎద్దల నరేందర్ రెడ్డి, బత్తిన విజయ్ కుమార్, వాయిగండ్ల నాగరాజు, మగ్ధూమ్, తాళ్లూరు శ్రీనివాసులు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపాస్ ద్రోహుల దిష్టిబొమ్మ దగ్ధం...

- మండలంలో రోజు రోజుకూ ఉధృతమౌతున్న ఆందోళనా కార్యక్రమాలు

- ఆందోళన కారుల అరెస్టు - సొంత పూచీకత్తుపై విడుదల

విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలో వాహనాల రద్దీ తగ్గించేందుకు మంజూరైన బైపాస్ రోడ్డు ను వి. కోట మండలానికి తూర్పు దిశగా ఏర్పాటు కు సంబంధిత శాఖ అన్ని రకాల అనుమతులు ఉన్నత స్థాయి అధికారులకు పంపించి పనులు ప్రారంభం చేయాల్సిన సమయంలో అదే బైపాస్ ను మండలం పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రం మీదుగా మార్చడంపై మండల ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. మం దల అభివృద్ధి కి అవకాశం లేకుండా చేస్తూ కొంత మంది కావాలనే బైపాస్ ను అడ్డుకున్నారని భావిస్తూ వారిని బైపాస్ ద్రోహులు గా పేర్కొంటూ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో శుక్రవారం బైపాస్ ద్రోహుల దిష్టిబొ మ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి తూర్పు వైపునే బైపాస్ సాధిం చడం కోసం ఎంతవరకైనా వెళతామని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సి. ఐ. ప్రసాద్ బాబు ఉద్యమకారులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచి పెట్టారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణపతి, ఇనాయతుల్లా ఖాన్, శివరాం, మైందల రామచంద్రుడు, వారణాసీ జగన్మోహన్ రెడ్డి,అబ్బుఖాన్, రోషన్, నిసార్, రంగనాథ్, వినోద్, లాయర్ శీనా, మాజీ ఎంపీటీసీ యాసీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పరిపాలన పై ఇదేమి ఖర్మ అంటున్న ప్రజలు..

విశాలాంధ్ర -వెంకటగిరి: నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మ అధ్యర్యంలోఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వెంకటగిరి పట్టణం 13వ వార్డు నందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ , రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమం పై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడారు.ముఖ్యంగా కరెంట్ బిల్లులు పెరుగుదల, ఇసుక రేట్లు పెరుగుదల, నిత్యావసర వస్తువుల పెరుగుదల, బ్రాందీ రేట్లు పెరుగుదల పై ప్రజలు స్పందించారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటుబడిందని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. అమరావతి రాజధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో నడుస్తుందని, ప్రజలు రచ్చబండలో వాపోయారన్నారు.ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత విపరీతంగా ఉందన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రాబోయే రోజుల్లో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుం టున్నారని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, రూరల్, సైదాపురం మండలాల అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు,క్లస్టర్ఇంచార్జిలు,యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మార్గశిర మాసం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మహాగణపతికి సుబ్రహ్మణ్యం స్వామికి, కాశీ విశాలాక్షమ్మ, కాశీ విశ్వేశ్వర స్వామికి నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి పూజ,మృత్యుంజయ హెూమం నిర్వహించారు .అనంతరం స్వామివార్లకు అర్చనలు పూజలు జరిపి నైవేద్యంసమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కబడ్డీ జట్టుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా స్థాయిలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో నిర్వహించిన జగనన్న క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని, రాయలసీమ జోనల్ పరిధిలోకి వెళ్లబోతున్న కబడ్డీ క్రీడాకారులకి ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ అభినందించారు. రాయలసీమ జోన్ లోనూ ప్రతిభ చాటి గూడూరు నియోజకవర్గానికి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగనన్న క్రీడా పోటీల నియోజకవర్గ ప్రతినిథి, ఫిజికల్ డైరెక్టర్ పఠాన్ కరీముల్లా ఖాన్, కబడ్డీ క్రీడాకారులు, వైసీపీ నాయకులు, అధికారులు, పీఈటీలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఏనుగు మృతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం - విద్యుత్ షాక్ కు గురై ఏనుగు మృతి చెందిన సంఘటన బంగారు పాళ్యం మండలంలోని మొగిలి వారి పల్లె సమీపంలోని అటవీ ప్రాంతంలో మామిడి తోపు సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామ సమీపంలోని కుంట బెల్ల అటవీ ప్రాంతం నుండి వచ్చిన మగ ఏనుగు గ్రామానికి చెందిన ఏకోదర నాయుడు మామిడి తోపు వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఢీ కొట్టింది. దీంతో ఏనుగుకు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించింది. సంఘటన స్థలాన్ని డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉన్నందున ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అప్పలు రైతులు పలువురు రైతులు అటవీశాఖ అధికారులతో తమ పంట పొలాలు ఏనుగుల దాడుల వలన నష్టపోతున్న తీరును వివరించారు. నష్టపరిహారం ప్రస్తుతం చెల్లిస్తున్న మొత్తాన్ని పెంచాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ బాలకృష్ణారెడ్డి, సీఐ నరసింహారెడ్డి ఎఫ్ ఆర్ వో నయీమ్ అలీ, ఎఫ్ ఎస్ ఓ లు శివకుమార్, రమేష్ ఎఫ్ బి ఓ లు ప్రతాప్ ఢిల్లీ రాణి పద్మావతి, శ్రీనివాసులు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుల టిడ్కో గృహాల పరిశీలన

5300 గృహాలకు గాను 35 గృహాల్లోనే నివాసం - మౌలిక వసతులు మృగ్యం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణ సమీపంలోని టిడ్కో గృహాలను శుక్రవారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్దిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో అద్దె ఇళ్లలో నెలనెలా బాడుగలు చెల్లించుకోలేక అవస్థలు పడుతున్న తరుణంలో గత టీడీపీ ప్రభుత్వం టిడ్కోగృహాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించి పేద ప్రజలకు అందించాలనే క్రమంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కేవలం టీడీపీ ప్రభుత్వం నిర్మించిందనే ఉద్దేశంతో నిర్మాణాలు పూర్తయి మూడేళ్లయినా లబ్దిదారులకు అప్పగించలేదన్నారు. ఇళ్ల ద్వారబందరాలు చెదలు పట్టాయన్నారు. నివాసం ఉన్న 35ఇళ్లకు మంచినీరు, విద్యుత్ వసతి కల్పించలేదన్నారు. విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నా 20 రోజులైనా స్పందించకపోవడంతో నిత్యం లబ్దిదారులు పనులు వదులుకుని గాంధీనగర్ టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన సిబ్బంది చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విష సర్పాలు సంచరిస్తుండడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా మాట్లాడుతూ ప్రస్తుతం 5309 టిడ్కో గృహాలు నిర్మిస్తే కేవలం 38 కుటుంబాలు మాత్రమే కాపురం ఉంటున్నారని తెలిపారు. అక్కడ మౌలిక వసతులు కల్పిస్తే మరింతమంది లబ్దిదారులు చేరుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీన టిడ్కో గృహ లబ్దిదారుల సమస్యలపై, టిడ్కోలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి టిడ్కో గృహ లబ్దిదారులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సీవీఆర్. కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవల సమస్యలపై ఎంపీకి వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో బిఎస్ఎన్ఎల్ సేవలలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బిఎస్ఎ న్ఎల్ ఉద్యోగులు తిరుపతి ఎంపి, చిత్తూరు ఎంపిలకు విన్నవించారు. శుక్రవారం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ తిరుపతి నందు జీఎం అధ్యక్షతన టిఏసి(టెలికం అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మన నియోజకవర్గ బిఎస్ఎన్ఎల్ సేవలు గురించి సమస్యలపై చర్చించారు. టెంపుల్ టౌన్గా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో ప్రతిరోజు దాదాపు నలభై వేల మంది భక్తులు టెంపుల్కి వస్తారని, ఇటువంటి పుణ్యక్షేత్రంలో 4జి సేవలు అందుబాటులో లేవని, సిగ్నల్స్ సరిగా రావడం లేదని, బిఎస్ఎన్ఎల్ నెట్ సర్వీస్ టౌన్ లో గాని చుట్టుపక్కల గ్రామాలలో అందుబాటులోకి రావడం లేదని, పై సమస్యలను పరిష్కరించాలని ఎంపి గురుమూర్తి సమక్షంలో తెలుపగా, ఈ సమస్యలన్నిటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేసినట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గం టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ సెన్నీరు కుప్పం శేఖర్ తెలిపారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి...

- వైసిపి ప్రభుత్వ పాలనపై రోడ్డెక్కిన టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' అంటూ టిడిపి నాయకులు నిర సన కార్యక్రమం చేపట్టారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశం మేరకు శ్రీకాళహస్తి నియోజ కవర్గం, ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామం నందు శు క్రవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజల్ని కలిసి ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మూడున్నర సంవత్సర కాలంలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమం చేయలేదని వారికి వివరిస్తూ వారి ద్వారా పార్టీ ఇచ్చినటువంటి నిరుద్యోగ సమస్య పై అడ్డగోలుగా నిత్యవసర పెరుగుదలపై, మద్యపానం మాదకద్రవ్యాల సమస్యపై, కుంటుపడిన అభివృద్ధి పై, ఇసుక మాఫియా పై, తాగునీటి సమస్యపై ప్రభుత్వం అవినీతిపై మహిళల భద్రతపై కరెంటు చార్జీలు పెంపుదలపై దుర్లభమైన రోడ్లపై నిధుల దుర్వి నియోగంపై, గిట్టుబాటు ధరల పైన, రాజధాని రాజకీయాల పైన, నిలకడ లేని పాలన పైన ఇంటిం టికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ప్రొఫార్మా రూపంలో పార్టీ కార్యాలయానికి పంపిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజల పడుతున్న ఇబ్బందులు, ఈ ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా బండారిపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు దారుణంగా ఉండడంతో అక్కడే కొద్దిసేపు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ నిరసన కార్యక్రమం ద్వారా రోడ్లు లేని గ్రామానికి దుస్థితి ఏమిటని, ఇదేం కర్మ మన రాష్ట్రానికి మన గ్రామానికి అని ప్రజలం దరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శితో పాటు క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు నాయుడు, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మం డల యువత అధ్యక్షులు గుణ యాదవ్, జిల్లా బీసీలు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పార్టీ నాయ కులు మురుగన్, అంకయ్య, కుమార్, రాంబతి తో పాటు స్థానిక నాయకులు గ్రామ కమిటీ అధ్య క్షులుసుబ్రహ్మణ్యంయాదవ్,ధనంజయులు,భతిరెడ్డి,తేజ, సుబ్బారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర - ఏర్పేడు: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశం మేరకు ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం నందు ఈరోజు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ డం అయినది ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజల్ని కలిసి ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మూడున్నర సంవత్సర కాలంలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమం చేయలేదని వారికి వివరిస్తూ వారి ద్వారా పార్టీ ఇచ్చినటువంటి నిరుద్యోగ సమస్య పై అడ్డగోలు నిత్యవసర పెరుగుదలపై మద్యపానం మాదకద్రవ్యాల సమస్యపై కుంటుపడిన అభివృద్ధి పై ఇసుక మాఫియా పై తాగునీటి సమస్యపై ప్రభుత్వం అవినీతిపై మహిళల భద్రతపై కరెంటు చార్జీలు పెంపుదలపై దుర్లోభమైన రోడ్లపై నిధుల దుర్వినియోగంపై గిట్టుబాటు ధరల పైన రాజధాని రాజకీయాల పైన నిలకడ లేని పాలన పైన ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ప్రొఫార్మా రూపంలో పార్టీ కార్యాలయానికి పంపడమైనది ఈ కార్యక్రమంలో ప్రజల పడుతున్న ఇబ్బందులు ఈ ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా బండారిపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు దారుణంగా ఉండడంతో అక్కడే కొద్దిసేపు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఆ నిరసన కార్యక్రమం ద్వారా రోడ్లు లేని గ్రామానికి దుస్థితి ఏమిటని ఇదేం కర్మ మన రాష్ట్రానికి మన గ్రామానికి అని ప్రజలందరికీ వివరించడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తో పాటు క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు నాయుడు పార్టీ నాయకులు నాగేశ్వరరావు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి మండల యువత అధ్యక్షులు గుణ యాదవ్ జిల్లా బీసీలు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం పార్టీ నాయకులు మురుగన్ అంకయ్య కుమార్ రాంబతి తో పాటు స్థానిక నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ ధనంజయులుభతి రెడ్డి తేజ సుబ్బారెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటన నేపద్యంలో భద్రత ఏర్పాట్లు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి తిరుమల రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 1400 మంది పోలీస్ సిబ్బంది తో భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.రాష్ట్రపతి పర్యటిం చు ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా స్వల్ప ట్రాఫిక్ ఆంక్షలతో పాటు మళ్లింపు కూడా ఉంటుంది. సమావేశ ప్రాంగణంలో క్షుణ్ణంగా అను అణువు తనిఖీలు నిర్వహించడం జరుగు తుంది. పర్యటన ప్రాంతాలలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను చేయటం జరిగింది. తిరుమల అప్ మరియు డౌన్ ఘాట్ రోడ్ మార్గాలలో బీడీ టీమ్, మరియు డాగ్స్ స్క్వాడ్ లతో విస్తృతంగా తనిఖీ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా తిరుమల ఘాట్ రోడ్ల మార్గాల నందు స్పెషల్ టీం ల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు తిరుమల పద్మావతి అతిథి గృహం నందు బస చేయు ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు జరిగింది. రాష్ట్రపతి తిరుమల తిరుపతి పర్యటన ముగించుకొని తిరిగి వెళ్లే వరకు ఎక్కడ కూడా చిన్న ఘటనలు కూడా జరగకుండా పూర్తి భద్రత కల్పించడం జరిగింది. పర్యటనకు అనుగుణంగా బందోబస్తు సిబ్బందిని నియమించి భద్రతను పటిష్టం చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అన్నారు.

# విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనతో పాటు భావితరాల భవిష్యత్తు బాబుతో నే సాధ్యమని ప్రజలకు అవగాహన కల్పించిన పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా స్థానిక మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోఆర్ వి బాలాజీ, కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడు,చాంద్ బాషా,ఖాజా ,నాగరాజా,సుబ్బ నాగయ్య,వెంకటరమణ,ఈశ్వర్, అఫ్రోజ్,వీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్లు వితరణ

విశాలాంధ్ర - చిత్తూరు: శ్రీ సత్య సాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు, సంతపేట, గిరింపేట, కొంగారెడ్డిపల్లి, వరిసరి ప్రాంతంలో నిరాశ్రయులుకు, మునిసిపల్ పారిశుద్య కార్మికులకు, బెడ్షీట్స్, మరియు చీరలు వితరణ చేసామని సమితి అధ్యక్షుడు ఎస్ మధు సుధనం తెలిపారు. ఈ సేవలో బలవికాస్ గురువులు అనురాధ, పాండురంగం , జిల్లా స్పిరితువల్ సమన్వయకర్త దేవరాజులు, జిల్లా సేవా సమన్వయ కర్తలు గజేంద్ర రెడ్డి, కన్వీనర్ శేష నారాయణ పాల్గొన్నారు.

## అందరూ మొక్కలు నాటడమే తక్షణ కర్తవ్యం

విశాలాంధ్ర - పలమనేరు : జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పలమనేరులో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవేంద్ర మాట్లాడుతూ... కాలుష్యం అనేది భావితరాలు ఎదుర్కొనబోయే భూతం లాంటిదని దానిని ఇప్పటినుండి నియంత్రించవలసిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కాలుష్యం పైన అవగాహన కలిగి చెత్తను కాల్చకుండా ఉండడం ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా ఉపయోగించడం ప్లాస్టిక్ వస్తువులను వాడడం తగ్గించడం మొదలగునవి చేయాలని కోరారు.తక్షణ కర్తవ్యంగా అందరూ యుద్ధ ప్రాతిపదికన భూమి పైన పచ్చదనాన్ని పెంచాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం బిల్డింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దార్ కీర్తి కి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ గుప్తా,జయంతి, రాజా, నాగరాజా,తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచలో సాకేంతికత అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - కార్వేటినగరం: నేటి పోటీ ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానంపై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ కంప్యూటర్స్ అక్షరాస్యత దినోత్సవాన్ని పురష్కరించుకుని కళాశాలలో కంప్యూటర్స్ సైన్సు అధ్యాపకులు పి. లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజియులురెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్క పని సాంకేతికతతో ముడిపడి ఉందని, అయితే ఇప్పటికి కూడా పేదరికం, నిరక్షరాస్యత, గ్రామీణ ప్రాంతాల మహిళలు సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో సామాజిక అభివృద్ధి ఒక ఆటంకమని గుర్తు చేశారు. అనంతరం డిజిటల్ విభజన అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించాలని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు, రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్యదర్శులు సుబ్బారెడ్డి, ధనంజయ నాయుడు అన్నారు పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె, రాయవారిపల్లె ,కావేటి గారి పల్లె పంచాయతీ పరిధిలో మండల టిడిపి అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మునికృష్ణ మనాయుడు ,సింధు, మండల టిడిపి ఉపాధ్యక్షులు ఇనాయ్ తుల్లా, కార్యదర్శి రమేష్ నాయకులు శ్రీనివాసులురెడ్డి, దేవా,నాగరాజ నాయుడు, కుమార్ రెడ్డి, రామ్మూర్తి, ప్రభాకర,శంకర, అన్నా స్వామి, చిన్నబ్బ, అన్సర్ భాష, మున స్వామి నాయుడు, రవి, గోవిందయ్య, సుదర్శన్ నాయుడు, మునికృష్ణ, నూర్ భాషా, సురేష్, మదన, వెంకట ముని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం: ఏపిఎం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చదువుకొనే వయస్సులో పెండ్లిండ్లు చేయకూడదని, పిల్లలను సమానంగా పెంచాలని, లింగ వివక్షత చూడకూడదని, నిర్మూలిద్దామని ఏపిఎం మునెయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం గ్రామంలో వై.యస్.ఆర్. క్రాంతి పథం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపియం మునెయ్య మాట్లాడుతూ చదువుకొనే వయస్సులో పెండ్లిండ్లు చేయకూడదని, పిల్లలను సమానంగా పెంచాలని, లింగ వివక్షత చూడకూడదని ప్రతి మహిళ దీని పై ప్రత్యేక దృష్టి సాగించాలని తెలియ చేశారు. న్యాయవాది అరుణ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పెండ్లి చేయడం వల్ల ఆరోగ్య పరంగా, ఆర్థిక వరంగా సామాజిక పరంగా అనేక సమస్యలు ఎదర్కోవలసి వస్తుందని, దయచేసి ఎవరూ బాల్య వివాహాలు చేయకూడదని, అలాగే ప్రోత్సాహించ కూడదని అలా చేస్తే చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. అలాగే ప్రతి శనివారం కోర్టు నందు ప్రతి శనివారం మండల లీగల్ సెల్ ద్వారా రేషన్ కార్డ్ వున్న వారు అందరూ ఉచితముగా న్యాయము పొందవచ్చు నని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు గోపి మాట్లాడుతూ మా గ్రామంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూస్తా మని, లింగ వివక్షతను నిర్మూలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరి, సిసి-లక్ష్మయ్య, విఓఏ-జయలక్ష్మీ, మహిళా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య కాదు -హత్యే... వెలుగు చూసిన పరువు హత్య

- పోస్ట్ మార్టం నివేదికలో బయటపడ్డ నిజాలు

విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లెలో జూలై 7న మోహన కృష్ణ 19 సం.ది ఆత్మహత్య కాదు, అది పరువు హత్యే నన్న సంగతి ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలకు వెళ్తే రెడ్డివారిపల్లికి చెందిన మోహనకృష్ణ తమ కులం కాని దళిత యువకుడిని ప్రేమించటంతో కుటుంబ సభ్యులే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీక రించి నట్లు సమాచారం. కడుపునొప్పి తాళలేక తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని అప్పట్లో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోస్టుమార్టం నివేదికలో ఆత్మహత్య కాదు హత్యా అని తేలడంతో. పోలీసుల కుటుంబం చర్యలు తీసుకునేందుకు శ్రీకరం చుట్టారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా ఆ కుటుంబం తీసుకునేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. రెడ్డివారిపల్లెలోని ఆ కుటుంబం ఇంటికి తాళాలు వేసి పరారీలో ఉన్నట్లు సమాచారం.

## బస్సు బోల్తా ఒకరు మృతి



విశాలాంధ్ర - పలమనేరు : ఓ ప్రైవేటు బస్సు బోల్తా ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం చెన్నై బెంగళూరు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... బెంగళూరు నుండి విజయవాడకు వెళుతున్న బస్సు శుక్రవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో పొగ మంచు విపరీతంగా ఉండడంతో రహదారి కనిపించకపోవడంతో రోడ్డు ప్రక్కనున్న డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఇందులో మృతిచెందిన వ్యక్తి గుంటూరు జిల్లాకు చెందిన వాసిగా పోలీసులు గుర్తించారు. బస్సులో ప్రమాదం జరిగినప్పుడు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. గాయపడిన వారందరినీ పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాడు-నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర - చౌడేపల్లె : నాడు-నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీఓ సుధాకర్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన చౌడేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను మండల ఎంపీడీఓ అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నీటి సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని,పంచాయతీ అధికారులకు కొళాయి కనెక్షన్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఇందులో భాగంగా నాడు - నేడు పనులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు వి.ఈశ్వర్ రెడ్డికి పలు సలహాలు,సూచనలు చేయడం జరిగింది. నాడు-నేడు పనులపైన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిష్ఠాత్మకంగా నాడు,నేడు పథకాన్ని తీసుకొచ్చిందని,ఇందుకోసం కోట్లాది రూపాయలునిధులను మంజూరు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్కిరణ్ కుమార్,సిఆర్ పి రఘు,ఉపాధ్యాయులు మురళి,రామచంద్ర,ఈశ్వర్,సుధాకర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## డిపాజిటర్లకు అధిక వడ్డీలు అందిస్తున్నాం: సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్

విశాలాంధ్ర - చౌడేపల్లె : సప్తగిరి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్లు చేస్తే ఆకర్షణీయమైన వడ్డీలు పొందవచ్చునని చౌడేపల్లి బ్రాంచ్ మేనేజర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ 1 నుండి 3 సంవత్సరాల కాలవ్యవధితో డిపాజిట్ చేస్తే జనరల్ కి 7.5 శాతం,సీనియర్ల సిటిజన్లకు 7.55 శాతం,సంవత్సరం వడ్డి జనరల్ కి 7.84 శాతం,సీనియర్ సిటిజన్లకు 8.45 శాతం వడ్డీ లభిస్తుందన్నారు.666 కాలవ్యవధి డిపాజిట్లపై జనరల్ కి 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకి 7.60 శాతం వడ్డీ లభిస్తుందని,సంవత్సర రాబడి జనరల్ కి 7.41 శాతం,సీనియర్ సిటిజన్లకు 8.00 రాబడి ఉంటుందన్నారు.999 రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై జనరల్ కి 7.15 శాతం,సీనియర్ సిటిజన్లకి 7.65 శాతం వడ్డీ లభిస్తుందని,సంవత్సర రాబడి జనరల్ కి 7.72 శాతం,సీనియర్ సిటిజన్లకు 8.32 శాతం లభిస్తుందన్నారు.అదేవిధంగా 7.90 శాతంతో వడ్డీతో గృహ రుణాలు,8.50 శాతంతో వడ్డీతో వాహన రుణాలు లభిస్తాయన్నారు.మరిన్ని వివరాలకు బ్యాంకుని సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సాంకేతిక పరిజ్ఞానం ఉట్టిపడేలా వైజ్ఞానిక ప్రదర్శన

- ఆకట్టుకున్న విద్యార్థుల నమూనాలు

విశాలాంధ్ర - చౌడేపల్లె : మండల కేంద్రమైన స్థానిక చౌడేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు తాము తయారు చేసినటువంటి పలు రకాల నమూనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ మానవుని యొక్క జీవితం సుఖమయం చేసుకోవడానికి సైన్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని తెలియజేశారు.ఆధునిక పరిజ్ఞానం వలన మన ప్రపంచం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలియజేశారు.సైన్స్ పరిజ్ఞానంతో విద్యార్థులు మేధోసంపత్తి పెరుగుతుందన్నారు.ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందడంలో సైన్స్,సాంకేతిక రంగాలు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో కొత్త పరిశోధనలపై దృష్టి సారించి దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి,ఈశ్వర్,విజయలక్ష్మి,సుధాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ కోసమే నేనున్నానంటూ ప్రజలకు బరోసా : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం ను గుడిపల్లి మండలం కోటపల్లి, పచార్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల్ని పలకరించారు. మీ కోసమే నేనున్నానంటూ ప్రజలకు బరోసా ఇస్తున్నా అని, మీకు ఏవైనా ప్రభుత్వం తరుపున పరిస్కారపరమైన సమస్యలు ఏమివున్న సరే నేను మీకోసం వాటిని పరిష్కరించదానికి అని ఎమ్మెల్సీ భరత్ ప్రజలకు బరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల్ని తెలుసుకుని కొన్నింటిని పరిష్కరించారు. మరికొన్ని సమస్యలకు కొన్ని రోజుల్లో పూర్తి చేసేలా హామీ ఇచ్చారు. అదేవిధంగా పచార్లపల్లి లో స్మశానానికి దారిలేక పోవడం తో ప్రజలు ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకురావడం తో వీలయినంత త్వరగా పని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు నిర్మాణం కొరకు అధికారులను వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పెన్షన్ లు రానివారికి వెంటనే అప్లై చేయించారు. పెన్షన్ ను అర్హులందరికీ నెలరోజుల్లో వచ్చేలా చూడాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, జడ్పిటిసి కృష్ణమూర్తి , ఎంపీపీ వరలక్ష్మి గోపి, వైకాపా నేతలు మంజు, వెంకటేష్, నాగభూషణం, రామ్మూర్తి, సుబ్బు, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అష్టావధానసహిత పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కుప్పం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రధానాచార్యులు డా. జింకా లక్ష్మీనారాయణ రచించిన శశాంక లేఖ పుస్తకాన్ని ఎమ్మెల్సీ కె. ఆర్. జె. భరత్ ఆవిష్కరించారు. పుస్తకం పరిస్ఫురణం గ్రంథాన్ని ద్రవిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ సి భరత్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టి అందరూ ఉన్నత చదువులతో ముందుకు సాగుతూ ప్రాంతీయభివృద్ధితో దేశాభివృద్ధికి పాటుపడాలని చూచించారు. రిజిస్ట్రార్ డా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో ఎంత ముందుకు సాగిన మాతృ భాషను మరువరాదని విద్యార్థులు అనునిత్యం పుస్తక పఠనం అలవరచుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ సందర్భంగా రచయిత డా. జింకా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పరిస్ఫురణం, శశాంక లేఖ పుస్తకాలలో ఈనాటి సంస్కృతి సంప్రదాయాలు, విద్యార్థుల ఉన్నత స్థాయికి ఎదుగుదలకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ పుస్తకాలు చక్కగా ఉపయోగపడుతుందని తన మనోభావాలను పంచుకున్నారు. సదస్సు సంచాలకులుగా వ్యవహరించిన డా. బోలుగద్దె అనిల్ కుమార్ మాట్లాడుతూ డా . జింకా లక్ష్మీ నారాయణ రచించిన పుస్తకాలు మన సంస్కృతీ సంప్రదాయాలు విలువలతో కూడిన అంశాలతో ఉన్నతంగా రచనలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా. పొదిలి నాగరాజు, ద్రావిడ విశ్వ విద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ పళని , మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ , ఎం పి.పి అశ్విని , గుడుపల్లె ఎం పి పి వరలక్ష్మి ,జెడ్పీటీసీ శ్రీనివాసులు కళాశాల అధ్యాపకులు బి. రామసుబ్బారెడ్డి, డా. కె. మాధవి, వి. నారాయణమూర్తి, డా. శైలజ, డా. జి. గణేష్, జి. నాగరాజు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ -2023 కార్యక్రమం పైబి ఎల్ ఓలతో సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీ : నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజక వర్గాలలో ఇప్పటికే అందిన ఫారం-6, 7 మేరకు క్షేత్ర స్థాయిలో బి.ఎల్.ఓ లు రానున్న 6 రోజులు ఉదయం 6 నుండే పరిశీలనకు వెళ్ళాలని సూచించారు. జనాభా ప్రాతిపదికన ఓటర్ల జాబితా, 18 సంవత్సరాల యువత నమోదు చూడాలని అన్నారు. కళాశాలలో మరొకసారి డ్రైవ్ నిర్వహి0చి 18 సం. యువత ఓట రు నమోదు చేయవలసి ఉంటుందని అన్నారు. పెండింగ్ ఫారం 6, 7 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 8 నాటికి పెండింగ్ లేకుండా అన్ని దరఖాస్తులు పూర్తి కావాలని అన్నారు. 2023జనవరి 5 న ప్రకటించి ఓటర్ల జాబితా తప్పులు లేని పారదర్శకత గా వుండాలని అన్నారు.

## మహిళా వర్శిటీని సందర్శించిన మాక్ పీర్ టీం

- ఉపకులపతి ఆచార్య జమున

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నాక్ ప్రిపరేషన్ లో భాగంగా శుక్రవారం మాక్ పీర్ టీం వర్సిటీని సందర్శించడం జరిగిందని ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులుఆచార్య వై.వి.రామిరెడ్డి,తమిళనాడులోనిమధురై కామరాజ్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆర్. కర్పగ కుమార వేళ్, నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య జి. రాజారామిరెడ్డి, కర్ణాటక స్టేట్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సి. విష్ణుకాంత్ విచ్చేసి యూనివర్సిటీలోని వివిధ విభాగాలను సందర్శించి తగు సూచనలను సలహాలను అందించడం జరిగిందన్నారు. రాబోయేనాక్లో ఉన్నత గ్రేడ్ సాధించే నిమిత్తమై మాక్ టీం విజిట్ ను ఏర్పాటు చేసినట్లుగా ఆమె తెలిపారు. ఈ టీము శనివారం ఇంకుబేషన్ సెంటర్స్,ఫిజికల్ ఫెసిలిటీస్ ను విజిట్ చేస్తారని ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య ఉమామహేశ్వరి దేవి తెలియజేశారు.

## సదుంలో రైతు బేరి సభ జరిపి తీరుతాం!

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త బోడే రామచంద్ర యాదవ్ నివాసంలో వారి అనుచరులు సాంబమూర్తి ఆనంద్ రైతు బెరి సభ నిర్వహణపై శుక్రవారం రోజునవిలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మా నాయకులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సదుం గ్రామంలో రైతు బేరి కార్యక్రమాన్ని నవంబర్ 28వ తేదీన నిర్వహించుకోవడానికి ఉన్నత స్థాయి పోలీస్ అధికారులకు అనుమతులు కావాలని కోరడం జరిగిందన్నారు మేము అడిగిన వెంటనే సదుం గ్రామంలో 30 యాక్ట్ అమలు నవంబర్ 30వ తేదీ వరకుఉన్నదని మీడియా ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు మా సభను వాయిదా వేసుకుని మరల డిసెంబర్ 4వ తేదీన రైతుభేరి సభ నిర్వహించుకోవడానికి మరల అనుమతులు కోరడం జరిగిందన్నారు పోలీసులు అనుమతులు ఇవ్వడానికి నిరాకరించి డిసెంబర్ 5వ తేదీ వరకు 30 యాక్ట్ అమలు లో ఉన్నదని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించకూడదని మీడియా ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు రైతు సమస్యల పట్ల పార్టీలకు అతీతంగా సభలు నిర్వహిస్తే ప్రభుత్వ పెద్దలకు వచ్చిన ఇబ్బంది ఏమిటో మాకు తెలియట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు సభ నిర్వహణ కొరకు హైకోర్టు అనుమతి కోరడం జరిగిందని తప్పనిసరిగా అనుమతులు వచ్చే అవకాశం ఉందని అనుమతులు వచ్చిన రాకపోయినా సభ నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు మాపై ఎలాంటి కేసులు పెట్టిన అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతన్నలు భారీ స్థాయిలో తరలివచ్చి మీకు జరుగుతున్న అన్యాయాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచించారు.

## కార్మికుల సమస్యల పరిష్కారాని కై పోరాటాలకు సిద్ధం కండి: ఏఐటియుసి

- ప్రధమ మహాసభ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరుపతి : ప్రియమైన ట్రాన్స్ పోర్ట్ కార్మికులారా ఆలోచించండి మనం నిత్యం నిరంతరం అనేక సమస్యలతో సతమతమవుతూ ఉన్నాం .ఒకవైపు ఆర్టీవో అధికారులు. మరోవైపు పోలీసులు ఇంకోవైపు కార్పొరేషన్ అధికారులు నిత్యం మనల్ని నగరంలోకి రానివ్వకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నారు అనేక షరతులు ఇబ్బందులు అవమానాల మధ్య మన ప్రయాణం కొనసాగుతున్నది న గరంలో స్టాండ్ పెట్టుకోవాలంటే అనేక ఇబ్బందులు. పగలు నగరంలోకి ప్రవేశించాలి అంటే భయం . ఇది చాలదన్నట్టు షేర్ ఆటో వారు నగరంలో పెద్ద పెద్ద లగేజీలు తోలుతున్నారు ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా పోలీసులు పట్టించుకోరు . ఫైనాన్స్ లో తీసుకున్న వెహికల్స్ కు ఇ ఎమ్ ఐ లు కట్టలేక కుటుంబాలు జరగక అప్పులతో సహవాసం చేస్తూ అవమానాలను భరిస్తూ రేపటి కోసం ఎదురుచూస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాం అందుకే అందరం కలుద్దాం ప్రధమ మహాసభలో మన సమస్యల పరిష్కారం కోసం. డిమాండ్స్ 1.నగరం లో పార్కింగ్ స్థలాలు కేటాయించాలి 2.మధ్యాహ్నం సమయాలలో కూడా నగరంలోకి వాహనాలను అనుమతించాలి 3.ఫైనాన్స్ వారి ఆగడాలు అరికట్టాలి. బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలి 4. షేర్ ఆటోల్లో తోలే లగేజీలను నగరంలో తిరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలి 5. ఆంధ్రప్రదేశ్ మినీ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) తిరుపతి నగర సమితి.

## సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్య

ప్రజాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మూడు నెలలకు ఒకసారి ప్రజా సమస్యలపై జరిగే సర్వసభ్య సమావేశంలో తీవ్ర స్థాయిలో ప్రజాప్రతిని ధులు విద్యుత్ సమస్యపై ఎమ్మెల్యే ఎదుట నిలదీశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహిం చారు. వైయస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యా నాథరెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యేకోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు విద్యుత్తు సమస్యలపై మూకుమ్మడిగా సంబంధిత శాఖ అధికారిని నిలదీశారు. మిగిలిన అధికారులు అభివృద్ధిపై సమీక్ష నిర్వహించడం జరిగింది. నీర్పాకోట, పల్లమాల పంచాయతీలలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ప్రారంభించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పలు పనులు పై ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్హరినాథ్రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణ రెడ్డి., బి ఎన్ కండ్రిగ ఉప సర్పంచ్ కేఎం రాజా, నిరంజన్ రెడ్డి, తులసి యాదవ్, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు, ఇన్చార్జి ఎంపీడీవోత్రివిక్రమ్, అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్క బండలో గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర -పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు నక్క బండ ప్రాంతంలో వార్డ్ కౌన్సిలర్ మనోహర్ మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ భాష ఆధ్వర్యంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం రోజునఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ నక్క బండ ప్రాంతంలో 80 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని కాలువలు రోడ్లు విధి దీపాలు త్రాగునీరుకు సంబంధించిన పైప్ లైన్లు అన్నీ చేయడం జరిగిందన్నారు నక్కబండ ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి ఒక ప్రైవేట్ స్థలంలో ఉండడంతో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో ప్రజా అవసరాల మేరకు రోడ్డుకు భూమి ఇవ్వాలని ప్రైవేట్ వ్యక్తులను అడిగి ప్రధాన రహదారిని వేయడం జరిగిందన్నారు ఇల్లు లేని అనేక మంది నిరుపేదలకు ఈ ప్రాంతం నందు దాదాపు 3000 పైచిలుకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎల్లప్పుడు పనిచేస్తుందని తెలియజేశారు ఈ ప్రాంత ప్రజలు వైయస్సార్ పార్టీ కి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్ మున్సిపల్ కమిషనర్ నరసింహా ప్రసాద్ రెడ్డి వైస్ చైర్మన్లు కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరడిగుంటలో జోరుగా రాష్ట్రానికి ఇదేమి కర్మ

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణం మరియు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం రోజున మండలంలోని ఆరడిగుంట గ్రామంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది గ్రామంలో ఇంటింటా తిరిగి వైయస్సార్ పార్టీ ప్రభుత్వ తీరుతో మన రాష్ట్రానికిఈ కర్మ పట్టిందని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట పార్ల మెంట్ ఉపాధ్యక్షులు బాలాజీ రాయల్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకొచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసుకు న్నప్పటి నుండి రాష్ట్రంలో ప్రజలు ఏ ఒక్కరు సంతోషంగా బ్రతకట్లేదని పేర్కొన్నారు ముఖ్యంగా ఉప్పు నూనె పప్పు బియ్యం వంటగ్యాసు కొనే పరిస్థితుల్లో ప్రజలు లేరని పేర్కొన్నారు మన రాష్ట్రానికి రాజధాని ఫలానా అని చెప్పే పరిస్థితి లేకుండా వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు ఈ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఏ ఒక్క పరిశ్రమ రాలేదని స్వచ్ఛందంగా పరిశ్రమ పెట్టాలన్న వైసీపీ నాయకులకు కమిషన్ ఇస్తే తప్ప పరిశోధన పెట్టించే పరిస్థితి లేకపోయిందని తెలి యజేశారు విద్యా ఆరోగ్యం తో పాటు ఆర్థిక వ్యవస్థను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ విధానాలతో నాశనం చేయడం జరిగిందన్నారు ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి వైయస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్, టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష నాయకులు సి వి రెడ్డి సుబ్రహ్మణ్యంరాజురెడ్డప్పనాయుడుమాధవరెడ్డి ప్రసాద్స్వామిరెడ్డి శేఖర్ యాదవ్ రామయ్య గంగులప్పసద్దాంనూరుల్లాషామీర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇదేమి కర్మ మన రాష్ట్రానికి-కార్యక్రమం ప్రారంభించిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఇదే మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలుగు తమ్ముళ్ల మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని కొండ్రెడ్డి కండిగ నుండి ప్రారంభించారు. పంచాయతీలోని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన గురించి వివరించారు. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన మొదలు కూల్చడమే తప్ప కట్టడం ఏమైనా చేశారా అని విమర్శిస్తూ వచ్చారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయిన రోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా దోపిడీలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, అక్రమ అరెస్టులు, తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కానీ అభివృద్ధి కానీ లేదన్నారు. నిత్యావసర ధరలు నింగికి ఎగిసాయన్నారు. స్టీలు సిమెంటు ఇసుక ధరలు చుక్కలు చూస్తూ సొంతంగా గూడు కట్టలేని స్థితిలో పేదలు తీవ్ర నిరాశ లో ఉంటున్నారన్నారు. ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత సర్వనాశనం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆలోచించి రాబోవు ఎన్నికల్లో రాష్ట్రా ని అన్ని విధాల అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సురేంద్ర నాయుడు, ఐటిడిపి మండల అధ్యక్షులు మారుకూరి రాకేష్ చౌదరి, సింగుసుధ, చంద్రమౌళి, వెంకటపతి నాయుడు, హేమాద్రి నాయుడు, మండేరావు, మునిరత్నం నాయుడు, నిరంజన్ నాయుడు, బెల్లంకొండ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 17న శ్రీకాళహస్తిలో మెగా జాబ్‌మేళా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ జన్మదినం వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిం చనున్నట్లు స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో బెంగళూరుకు చెందిన వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి, ఐటీఐ, బీటెక్ తో పాటు ఏదైనా డిగ్రీ చదివిన వారు ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించు కోవాలని బియ్యపు మధుసూదనరెడ్డి కోరారు. మరిన్ని వివరాలకు 7019609712, 6303667655, 6300589585, 9347755466 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. అదేవిధంగాజాబ్‌మేళాకుహాజరయ్యేవారు Srikalahastijobmela.com లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

- పురపాలక కమిషనరు బాలాజీ నాయక్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: దుకాణాల్లో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు బాలాజీనాయక్ హెచ్చరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని హెూటళ్లు, బేకరీల్లో జరిగే అక్రమాలు గురించి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ వై.కోటేశ్వరబాబు ఇటీవల తిరుపతి కలెక్టరు వెంకట్రమణారెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావుకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దుకాణాలు తనిఖీ చేయాలని పురపాలక సంఘం కమిషనరు బాలాజీ నాయక్ ను వారు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు బాలాజీ నాయక్ శుక్రవారం పురపా లక సంఘం పరిధిలోని పలు హెూటళ్లు, బేకరీలపై తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. నిబంధనలు పాటించని దుకాణదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ... హెూటళ్లు,బేకరీలలో తప్పకుండాపరిశుభ్రతపాటించాలన్నారు. శుభ్రత పాటించక పోతే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి దుకాణ దారుడు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు కలిగించినా... వారిని మోసం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఫిర్యాదు మేరకు స్పందించి హెూటళ్లు,బేకరీలపైదాడులు చేసినందుకు ఆ కమిషను ఏపీడిప్యూటీఛైర్మన్‌కోటేశ్వరబాబుఅధికారులకు కృతజ్ఞతలు తెలియ చేశారు. భవిష్యత్తులోకూడా ఇలాగే సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాత ఆర్కార్డు ఆదిఆంధ్రవాడ గ్రామస్తులకి ఇంటి స్థలాలు ఇవ్వాలి: సిపిఐ, టిడిపి



విశాలాంధ్ర - పుత్తూరుటౌన్: నగరి నియోజకవర్గం విజయపురం మండలంలోని గత కొంత కాలంగా పాతార్కాడు గ్రామంలోని ఏ ఏ డబ్ల్యు గ్రామస్తు లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ గతంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది,నగరి అర్ డీ ఓ కార్యాలయం వద్ద సుమారు 8 రోజులు రిలే నిరాహారదీక్షలు చేసాము ఈ సందర్భంగా ఆర్డీవో ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు అర్హులైన వారికి ఇప్పిస్తామని చేపినందున విరమించడం జరిగింది. హామీ ఇచ్చి ఇప్పటికే ఐదు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి ఇంటి స్థలాలు చూపించలేదని నగరి ఆర్డీవో విజయపురం ఎమ్మార్వో తెలియజేస్తూ ఆర్డిఓ వినతి పత్రం ఇవ్వ డం జరిగింది అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ కచ్చితంగా సమస్యను పరి ష్కరిస్తామని ఎమ్మార్వో వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది క్షూరికాపురం పంచాయతీలోని పశువుల మేతకు దారి లేనందువలన దారి కల్పించాలని కోరడం జరిగింది. ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పంది ంచి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీ పి ఐ పార్టీ నియోజవర్గ కార్యదర్శి కోదండయ మండల టీడీపీ అధ్యక్షుడు రమేశ్ రాజు క్షురికపురం సర్పంచ్ శేఖర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

## వీధి వ్యాపారులకు అండగా మేముంటాం

- రామచంద్రారెడ్డి భరోసా

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుచానూరు పంచాయతీలో వీధి వర్తక వ్యాపారులందరూ కలిసి "పద్మావతి గ్రామీణ వీధి వర్తక వ్యాపార సంఘాన్ని" ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆ యూనియన్‌కు గౌరవ అధ్యక్షులుగా తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కే. రామచంద్రారెడ్డిని గౌరవ సలహాదారులుగా ఎన్. చంద్రశేఖర్ రెడ్డి ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిని ఎన్ను కోవడం జరిగిందని, ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం యోగిమల్లవరం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద యూనియన్ కు సంబంధించిన స్థూపం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున సత్క రించారు. ఆయన మాట్లాడుతూ దాదాపు తిరుచానూరు పంచాయతీలో 500 నుంచి 1000 మంది వరకు వీధి వర్తక వ్యాపారం చేసుకునేవారు ఉన్నారని వారందరికీ పంచాయతీ నుండి అందాల్సిన అన్ని సదుపాయా లను అందిస్తామని, దానికి తదుపరి జరిగేటువంటి పంచాయతీ బోర్డు సమావేశంలో చర్చించి ఒక న్యాయం చేస్తామని, ఆయన వీధి వర్తక వ్యాపా రులకు భరోసాను ఇచ్చారు. ఏఐటియూసి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2014 వీధి విక్రయిదారుల చట్టాన్ని పార్లమెంటు ఆమోదిం చిందని,ఆ చట్టం ఆధారంగా వీధి వర్తక వ్యాపారుల అందరిని సర్వే నిర్వహించి వారందరికీ గుర్తింపు కార్డులు స్థలాలు కేటాయించడం, అలాగే పంచాయతీ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి ఎన్ చంద్ర శేఖర్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు మునీంద్ర రాయల్, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ సభ్యులు యోగానంద రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు నాగరాణి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, శ్రీ పద్మావతి వీధివిక్రయిదారుల సంఘం నాయకులు శ్రీనివాసులు, మురళి, జబ్బార్ గంగులప్ప, గణేష్, వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ వారోత్సవాలను పురస్కరిం చుకుని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి ఆదేశాల మేరకు పట్టణంలోని తెట్టు సమీపంలో గల నలంద ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. రాజ్యాంగం ప్రాథమిక హక్కులు, ప్రాథ మిక విధులు అనే అంశంపై ఈ పోటీలు జరిపారు. ఈ పోటీల్లో దేవేంద్ర, బాలాజీ, దినేష్ అనే విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని ఉపాధ్యాయులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, న్యాయవాది అరుణ్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటన విజయవంతం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర - రేణిగుంట : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రేణిగుంట విమా నాశ్రయంలో జిల్లా ఎస్పీ పరమే శ్వర్ రెడ్డి, జెసి డీకే బాలాజీ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై భారత రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి మొదట సారిగా తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారని అందుకు తగ్గ ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవి అండ్ ఎస్ ఓ నరసింహ కిషోర్, అదనపు ఎస్పి కులశేఖర్, తిరుమల ఏ ఎస్ పి మునిరామయ్య, ఏ ఎస్ పి విమల కుమారి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఆర్డీవోలు శ్రీకాళహస్తి రామారావు, తిరుపతి కనక నరసారెడ్డి, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ శుక్లా, డిఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డా. రామ్ , జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇంఛార్జి అధికారి దయాసాగర్, జిల్లా ఫైర్ అధికారి రమనయ్య, డిఎస్పీ లు రామచంద్రయ్య, చంద్ర శేఖర్, సురేంద్ర, నందకిషోర్, భద్రతా సిబ్బంది , అధికారులు రేణిగుంట తహసిల్దారు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి వద్ద వైన్ షాప్ వద్దు : సిపిఐ

విశాలాంధ్ర - రేణిగుంట : ఆసుపత్రి పాఠశాల గ్రామం మధ్యలో మద్యం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధాకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి జే వి చలపతి లు తెలిపారు. రేణిగుంట అన్నాసామీపల్లి మార్గమధ్యంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన మద్యం షాపు వద్దని మద్యం షాపు వద్ద శనివారం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ చలపతిలు మాట్లాడుతూ గ్రామ మధ్యలో నేలకొల్పుకుటం దారుణమైన విషయమని ఈ మార్గంలో ఎంతో మంది మహిళలు, గ్రామస్తులు, విద్యార్థులు, ప్రభు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి రోగులు, గర్భిణులు ప్రయాణిస్తుంటారని ఈ మార్గంలో మద్యం షాపు నెలకొల్పడం ఎంతవరకు సమంజసం అని, వాటికి అను మతి ఇవ్వడం ఎంతవరకు సబబు అధికారులు తెలపాలన్నారు. అన్నాస్వామిపల్లి, వెంకటాపురం పలు గ్రామాలకు రాత్రి వేళలో, అర్థరాత్రి వేళలో విధులు నిర్వహించి ఇంటికి వెళుతుంటారని, కాలేజీలో నుండి పాఠశాలల నుండి విద్యార్థినిలు కూడా ఈ మార్గంలో వెళ్తుంటారని వారికి ఎంత ముప్పు ఉంటుందో అధికారులు అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ సమస్యలు ఏవి పట్టించుకోకుండా మద్యం షాపుకు అనుమ తిస్తే ఎంత దూరమైన వెళ్తామని, ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టి మద్యం షాపు మూయించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తెలిపారు. వైకాపా నాయకురాలు ఈశ్వరి మాట్లాడుతూ మద్యం షాపు చుట్టూ ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, గ్రామాలు ఉన్నాయని ఈ క్రమంలో ఇక్కడ మద్యం షాపుకు ఏ విధంగా అనుమతిస్తారని మండిపడ్డారు. మద్యం షాపు లేకుండానే ఈ మార్గంలో విద్యార్థులు రావాలంటే భయపడుతుంటారని వారిని ఇంటికి తీసుకొని వచ్చేటప్పుడు తల్లిదండ్రులు వెంట వెళ్లి తీసుకొచ్చే పరిస్థితి ఉందని ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే మద్యం షాపు పెడితే పరిస్థితి ఏంటని అన్నారు. కనుక అధికారులు ఆలోచించి ఇక్కడ మద్యం షాపుకు అనుమతి ఇవ్వకూడదని గ్రామస్తులు కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వైఎస్ మణి, మోహన్ రెడ్డి, కార్తీక్ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కూలి రేట్లు పెంచకపోతే ఉరితాళ్లే శరణ్యం : ఏఐటీయూసీ



విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మండలం లోని ఐఎంఎఫ్ఎల్ డిపో వద్ద శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిపో కార్మికులు 5 వ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు.డిపో కార్మికులను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి జే వి చలపతి, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వి. కార్తీక్, బి. మోహన్ రెడ్డి. లు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకొక్కసారి ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో కార్మికులకు కూలి రేట్లు పెంచాల్సి ఉందని, కానీ రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న వాళ్లకి కూలి రేట్లు పెంచలేదన్నారు. కార్మికులకు ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. సౌకర్యం కల్పి ంచాలని, కూలి రేట్లు బాక్స్ కు పది రూపాయలు ఇవ్వాలని, ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, వారికి రిటైర్మెంట్ పెన్షన్ సదుపాయం కల్పించాలని, డిపో నందు మరుగుదొడ్లు కట్టించాలని, రెవెన్యూ శాఖ మరియు కలెక్టర్ సలందించి వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందిం చకపోతే మాకు ఉరి తాళ్లే శరణ్యం అని కార్మికులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లు పెంచకపోతే పోరాటాన్ని ఉధృతం చేసి ఉద్యమంగా మలుస్తామని తెలిపారు. యా కార్యక్రమంలో ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన చక్రవర్తి

విశాలాంధ్ర -తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ ఎస్పీగా కె.చక్రవర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు ఏఎస్పీ గా ఉండగా పదోన్నతి మీద టాస్క్ ఫోర్స్ ఎస్పీ బదిలీ పై వచ్చారు. ఛార్జ్ తీసుకుని మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ ఎస్పీగా ఎర్రచందనం పరిరక్షణ కు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శేషా చలం అడవులు నుంచి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు. స్మగ్లర్లను ఉక్కుపాదం తో అణచి వేస్తామని అన్నారు. దీనికి ప్రత్యేక వ్యూహాలను, ఇతర అధికారులతో కలసి రూపొందిస్తామని తెలిపారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఆర్ ఐ, సీఐ,ఎస్ ఐ తదితర అధికారులతో సమావేశమయ్యారు.

## పేరడం గ్రామంలో వరవ కాలువ ఆక్రమణ

ప్రేక్షక పాత్ర వహిస్తున్న రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం పేరడం గ్రామంలో వరవ కాలువ ఆక్రమణకు గురైనట్లు స్థానికులు పలువురు ఆరోపించారు. వరవ కాలువ ఆక్రమణ పై స్థానికులు రెండు రోజుల క్రితమే రెవెన్యూ అధికారులకు వినతులు ఇవ్వడం జరిగింది.అయితే రెవెన్యూ అధికా రులు దీనిపై ప్రేక్షక పాత్ర వహించడంతో పుదుకుప్పం గ్రామానికి చెందిన ఓ రైతు ఏకంగా వరవకాలవను ఆక్రమించుకొని గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్నారు.వర్షాలు పడ్డప్పుడు అడవి నుంచి వచ్చే వరద నీరు వరవ కాలువ ద్వారా రెడ్డి గుంట చెరువుకు వెళ్తోంది.అయితే రెడ్డిగుంట చెరువు పక్కనే పుదుకుప్పం చెందిన రైతు మామిడిని సాగు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మామిడి తోటకు దారి ఏర్పాటు కోసం రైతు ఏకంగా వరవ కాలువను ఆక్రమించుకొని గ్రావెల్తో రోడ్డును నిర్మిస్తున్నట్లు స్థానిక రైతులు పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే సత్యవేడు టు ఊతుకోట ప్రధాన మార్గంలో పేరడం గ్రామం వద్ద వరవకాలవను ఆక్రమించుకొని గ్రావెల్ రోడ్డు నిర్మించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నా యి.వరవకాలవను ఆక్రమించుకొని రోడ్డు నిర్మించడానికి గ్రావెల్ను గురువారం ట్రాక్టర్ల ద్వారా తరలించారు.పైగా వరవకాలవ ఆక్రమణపై రైతుల పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు దీనిపై చర్యలు తీసుకోవడంలో మీనా మీసాలు లెక్కించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరవ కాలువ కబ్జాకు గురైతే భవిష్యత్తులో అడవి నుంచి వచ్చే వరద నీరు రోడ్డుపై కాకుండా ఇతర రైతుల మామిడి తోటల వైపు పోటెత్తే ప్రమాదం లేక పోలేదని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించి వరవకాలవ ఆక్రమణకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు వరద నీరు సాఫీగా రెడ్డి గుంట చెరువుకు చేరేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

## గోసంరక్షణకు రూ.30వేలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో లోబావిలో నిర్వహిస్తున్న గోశాలలోని గోవుల సంరక్షణకు ముప్పాళ్ల కృష్ణంరాజు దంపతులు శుక్రవారం రూ.30వేలు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## కైలాససదన్‌కు రూ.16లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా లోబావిలో నిర్మించిన కైలాస సదన్ అతిథి గృహానికి శ్రీకాళహస్తికి చెందిన గీతభ్యాసరత సమాజం నిర్వాహకులు రామమూర్తి స్వామి శుక్రవారం రూ. 16లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏసీ మల్లికార్జునరావు, విజయలక్ష్మి, చెంచు రాఘవులు, నరసింహ గుప్త ,చంద్ర శేఖర్ రాజు, ప్రమీలమ్మ, సుధాకర్ రాజు, కళ్యాణ్ చక్రవర్తి, శివశంకర్, శ్రీనివాస్, అయ్యప్ప ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పిల్లవాడిని పాఠశాలకు పంపాలి

- ప్రధానోపాధ్యాయురాలు దేవసేన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చదువే ఆస్తి అని, చదువుకుంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితికి ఎదగవచ్చని, విద్యతోనే ప్రగతి సాధ్యమవుతుందని, కావున ప్రతి పిల్లవాడిని పాఠశాలకు పంపాలని ప్రధానోపాధ్యాయురాలు దేవసేన తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం, అక్కుర్తి గిరిజన కాలనీలో ప్రాథమిక పాఠశాలల విద్యా కమిటీ తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధిపై అవ గాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవసేన మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిని పాఠశాలకు పంపాలని, పాఠశాలలో నాడు నేడు కార్యక్రమాలు మధ్యాహ్న భోజన పథకం, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి తదితర కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గిరిజన కాలనీలో ప్రతి బిడ్డ పాఠశాలకు రావాలని, చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని, విద్యతోనే ప్రగతి సాధించవచ్చునని తెలిపారు. విద్య లేకపోతే సమాజంలో గౌరవం అభివృద్ధి ఉండదని కనుక తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను పాఠశాలకు పంపించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియో గించుకుని నిరక్షరాస్యులుగా మారకుండా చూడాలని తెలిపారు. అలాగే పౌష్టికాహారం పైన మహిళలకు అవగాహన కలిగించారు. బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని, బాలికలు చదువుకున్నప్పుడే వారి అభివృద్ధికి తోడ్పడగలమని, సమాజంలో బాలికలు కూడా సమ భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శివ, అంగన్వాడీ టీచర్ సుబ్బలక్ష్మి, వాలంటీర్ ఉష, ఉమా, తల్లిదండ్రులు, ప్రజాప్రగతి ట్రస్ట్ సిబ్బంది మురుగేష్, సంఘమిత్ర కాంతమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- 7వ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పాలిటెక్నిక్ కాలేజీలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ సుల్తానా బేగం మాట్లాడుతూ మన అవయవాల్లో గుండె ఎంత ముఖ్యమో మన దేశం కూడా అలాగే ప్రధానమని చెప్పారు. మన దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# విశాలాంధ్ర తిరుపతి జిల్లా



## టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణం గాంధీ నగర్ సమీపంలోని టిడ్కో ఇళ్ల లబ్ధి దారులతో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, అధికారులతో కలిసి శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిడ్కో ఇళ్ళు నివాసయోగ్యంగా ఉన్నాయ న్నారు. లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయాలన్నారు. టీడ్కో ఇళ్ళు పొందిన లబ్ధిదారులు వెంటనే గృహప్రవేశాలు చేసి చేరిపోవాలని సూచించారు. మౌలిక వసతులు ఇప్పటికే కల్పించామని, అవస రమైన వసతులు కూడా కల్పిస్తామన్నారు. టిడ్కో గృహాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే పట్టించుకోకపోతే మళ్లీ మురికివాడలుగా మారే ప్రమాదం ఉందన్నారు.పరిశుభ్రంగా నిర్వహించడం, శానిటైజేషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, వీధి లైట్లు, నిర్వహణ తదితర అంశాలపై అసోసియేషన్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, వైసీపీ సీనియర్ నాయకులు సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాశిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు పలువురు ప్రముఖ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నేదురుమల్లికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-కోట: వైకాపా రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి తిరుపతి జిల్లా నూతన అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా తన స్వగ్రామమైన వాకాడుకు శుక్రవారం వస్తుండడంతో నేదురుమల్లి అభిమానులు భారీ స్థాయిలోస్వాగత ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు కొడవలూరు ధనంజయ రెడ్డి దేవారెడ్డి నాగూర్ రెడ్డి,వేమారెడ్డిషనీల్ రెడ్డి,నేదురుమల్లి.హరీష్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి తూపిలి రామచంద్రారెడ్డి కోట క్రాస్ రోడ్ వద్ద భారీ స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు దారి పొడవునా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి 300 బైక్ లతో ర్యాలీగా వందలాది మంది కార్యకర్తలు జై జగనన్న జై రామన్న అంటూ నినాదాలు చేస్తూ రామ్ కుమార్ రెడ్డి గజమాలతో సత్కరించి పూలవర్షం కురిపించారు భారీగా అవుట్లు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజ కవర్గం బాధ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొట్టంబేడు మండలం కాసరంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ తిరుగుతూ జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరి ంచారు. వారి అభిప్రాయాలను, సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిత్యావసర సరుకులు, విద్యుత్, ఆర్టీసీ, ఇంటిపన్ను ఇలా అన్ని రకాల ధరలు పెరిగి పోయాయన్నారు. ధరలు పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు అర్ధాకలితో బతుకులు వెళ్లదీయా ల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల కారణాలు చూపుతూ అర్హులైన ప్రజలకు కూడా సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయన్నారు. ప్రజలు అభద్రతా భావంలో బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిస్థితి మరింత దారుణంగా తయారైం దన్నారు. ఇక్కడ ప్రజల కోసం పోరాటం చేసే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు బనాయిస్తూ భయభ్రాం తులకు గురి చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. సోమశిల-స్వర్ణముఖి అనుసంధాన కాలువ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ పనులు వెంటనే పూర్తి చేయించి చెరువులకు నీరు విడుదల చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు, తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష, ఆ పార్టీ నేతలు శంకరనాయుడు, ప్రకాశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి : ఈ రోజు పట్టణం లోని కల్యాణ మండపం లో వెంకటగిరి నియోజక వర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్రమహాసభల గోడ పత్రికఆవిష్కరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో డిసెంబర్ 7, 8 తేదీల్లో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభల్లోమున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత జీతాల పెంపు తదితర అంశాలపైతీర్మానాలుజె.రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిసెంబర్ 7, 8 తేదీల్లో ఒంగోలు నగరంలో నిర్వహించు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర నాల్గవ మహాసభల జయప్రదం కోసం మధ్యాహ్నం రెండు గంటలకు పుత్తూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర ముత్తుస్వామి గుడి వద్ద యూనియన్ నాయకులు గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. రామచంద్రయ్య మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కనీసవేతనం రూ 26 వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికు లందరికీ కూడా పక్కా గృహాలు నిర్మించాలని తదితర అంశాల పైనమహాసభలలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు ప్రతి మున్సిపల్ కార్పొరేషన్, మరియు మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున కార్మికులు హాజరు కావాలని, ఏడో తేదీ ఒంగోలు లు జరిగే ర్యాలీలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ మహాసభలకు ఏఐటిసయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఒంగోలు మేయర్ సుజాత తదితరులు అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి మహేష్,టి విజయ్,ఎన్ హరినాథ్,పియాకోబ్,పి చలపతి,గోవింద్ స్వామి,మణమ్మ,వజ్రమ్మ ,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితులకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి: శుక్రవారం రోజున డిసెంబర్ ఫస్ట్ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తిరుపతిలోని రుయా హాస్పిటల్ నందు హెచ్ఐవి పిల్లలకు పోషక విలువలు కలిగిన న్యూట్రి షన్ ఫుడ్, ఫుడ్ గ్రెన్స్ ను తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 15 వేల రూపాయల విలువ చేయు పోషక ఆహార వస్తువులను క్లబ్బు తరపున ఉచితంగా అందించడం జరిగినది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలో చాలా సంతృప్తి ఉందన్నారు. ఈ రోజు ఇక్కడ ఈ పిల్లలను చూసి మనసు చలించిపోయిందన్నారు .చక్కటి బాల్యాన్ని అందరు పిల్లలతో ఆనందంగా గడపాల్సిన వయసులో హెచ్ఐవి బారిన పడి బాధపడుతున్న పిల్లలను చూసి చాలా బాధ కలిగిందన్నారు. ఇటువంటి పిల్లలకి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. అనంతరం పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ బ్యాగులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిస్ట్రిక్ట్ అడిషనల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి అరుణ సులోచన గారు, లయన్స్ క్లబ్ కార్యదర్శి చిత్రా మోహన్, ట్రెజరర్ ముబారక్ భాషా ,డిస్టిక్ క్యాబినెట్ అదనపు కార్యదర్శి కె. రాజేంద్రప్రసాద్ ,సభ్యులు ఎం ఆర్ రాజా ,జి.సురేష్, మేరీ ,లోకేష్ బాబు, నరేష్ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రోగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు :ఆంధ్ర మహిళా మండలి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీఓ కిరణ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఇన్నర్ వీల్, మహిళా మండలి సేవలు అభినందనీయమన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి సంస్థల ప్రతినిధులు రోహిణి, తహశీల్దార్ బాల లీలారాణి పాల్గొన్నారు.